www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 30 మే 2025

పర్యాటక ప్రదేశాలలో యోగాభ్యాసం

ప్రజాశక్తి- కడప అర్బన్ : యోగాంధ్ర 2025లో భాగంగా 'ఒకే భూమి, ఒకే ఆరోగ్యం' అనే నినాదంతో వైఎస్ఆర్ కడప జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలలో యోగాభ్యాసం నిర్వహిస్తున్నట్లు జిల్లా పర్యటక శాఖ ఇంచార్జి అధికారి సురేష్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తున్న మాసోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర -2025 కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తోందని తెలిపారు. అందులో భాగంగా ఈ కార్యక్రమం ఉదయం 6 నుంచి 8 గంటల వరకు ఉంటుందని పేర్కొన్నారు. ఈనెల 30న ఒంటిమిట్ట దేవాలయ ప్రాంగణంలో, దక్షిణ ద్వారం, ఉద్యానవనం, జూన్ 5న సిద్దవటం కోట వద్ద, 12న శిల్పారామంలో 18న గండికోట కోట/లోయ వద్ద ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

బహిరంగసభలో మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు, హాజరైన భారీ జనసందోహం

పోటెత్తిన.. పసుపుదళం

- పసుపుమయంగా మహానాడు ప్రాంగణం
- వాహనాల రద్దీతో రహదారులు కిటకిట
- అడుగడుగునా స్తంభించిన ట్రాఫిక్
- ముగిసిన మూడ్రోజుల మహానాడు

సిఎం చంద్రబాబుతో కలిసి అభివాదం తెలుపున్న జిల్లా నాయకులు, ఎమ్మెల్యేలు

కడపలో నిర్వహించిన టిడిపి మహానాడు బహిరంగ సభకు పసుపుదళం పోటెత్తింది. రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి కార్యకర్తలు, నాయకులు వేలాది వాహనాల్లో చేరుకున్నారు. కడప, రాజంపేట, కమలాపురం, మైదుకూరు, ప్రొద్దుటూరు, బద్వేల్ ప్రాంతాల నుంచి పలువురు యువకులు బైక్‌లపై మహానాడు బహిరంగసభకు తరలివచ్చారు. గురువారం చివరి రోజు నిర్వహించిన బహిరంగ సభలో కడప జిల్లాకు ఏదైనా భారీ పరిశ్రమను ప్రకటిస్తారనే ఆశలతో పెద్దఎత్తున హాజరయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రసంగాన్ని ఆసాంతం ఆసక్తిగా ఆలకించడం కనిపించింది. ఎటువంటి కొత్త ప్రాజెక్టు ప్రకటన చేయకపోవడంతో కాస్త నిరుత్సాహాన్ని కలిగించింది.

సిఎం చంద్రబాబుకు నాగళి అందజేస్తున్న కమలాపురం ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

టిడిపి రాష్ట్ర మహానాడు బహిరంగ సభ మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభమైంది. మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు అధ్యక్షత వహించారు. ముందుగా రాయలసీమ నాయకుల నుంచి ఐటి, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. కడప జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవిత, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, కడప ఎమ్మెల్యే ఆర్.మాధవి, ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి, పులివెందుల ఇన్‌ఛార్జి బి.టెక్‌రవి, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్‌రాజు, కడప పార్లమెంట్ అధ్యక్షులు ఆర్.శ్రీనివాసులరెడ్డి వైసిపి పాలనలో రాష్ట్రాభివృద్ధి ధ్వంసమైందని విమర్శించారు. వైసిపి హయాంలో టిడిపి కార్యకర్తలు బయటికి రావడానికి భయ పడేవారని,అటువంటి సమయంలో యువగళం పేరుతో ఐటి, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ పాదయాత్ర చేపట్టడంతో పహల్గాం దా డుల తరహాలో వైసిపి పునాధులు బీటలు వారాయన్నారు. తల్లికి, చెల్లింకి న్యాయం చేయలేని నాయకుడు రాష్ట్రానికి ఏమి న్యాయం చేస్తాడని ప్రశ్నించారు.

రింగురోడ్డుపై వాహన రద్దీ..అవస్థల్లో ప్రజానీకం

టిడిపి మహానాడు నిర్వహణ నేపథ్యంలో కడప ఔటర్ రింగు రోడ్డులో వాహనాల రద్దీ నెలకొంది. ఉదయం 7.30 గంటల నుంచే రాష్ట్రంలోని నలుమూలల నుంచి కార్యకర్తలు బహిరంగ సభ వేదికకు చేరుకోవడం మొదలుపెట్టారు. టూరిస్ట్ వాహనాలు, స్కూల్, కాలేజీ బస్సులు, ప్రయివేటు వాహనాలు, కార్లతోపాటు కాలినడకన సైతం తరలివచ్చారు. జిల్లా పోలీస్ అధికారులు 50 వేల వరకు వాహనాలు వస్తాయని అంచనా వేసి, 23 చోట్ల పార్కింగ్ సదుపాయాలను ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సాయంత్రం మూడు గంటల సమయంలో ప్రసంగించే వరకు కార్లు, బస్సులు రాకపోకలు కొనసాగుతూనే ఉన్నాయి. పోలీసులు వాటిని పార్కింగ్ స్థలాలకు పంపించడానికి ఆపసోపాలు పడుతూ కనిపించారు. బహిరంగసభకు సమీపంలోని గ్రామాలకు చెందిన వారు

ద్విచక్రవాహనంతో ఆకట్టుకున్న అభిమానులు

కాలి నడకన బహిరంగ సభకు చేరుకుంటూనే కనిపించారు.

లక్షలాది మందికి భోజన సదుపాయం

రాష్ట్రంలోని నలుమూల నుంచి మహానాడు బహిరంగ సభకు బయల్దేరిన ప్రజానీకానికి తిరుపతి ప్రాంతాలకు వెళ్లే వారికి రాయచోటి ఘాట్, కోస్తా ప్రాంతాలకు వెళ్లే వారికి చెన్నూరు, ఖాజీపేట, వల్లూరు, పులివెందుల ప్రాంతాలకు వెళ్లే వారికి వైవీయూ, నెల్లూరు ప్రాంతాలకు వెళ్లే వారికి రిమ్స్ పోలీస్‌స్టేషన్ తదితర ప్రాతాల్లో పెద్దఎత్తున గుడారాలు వేసి సుమారు లక్షలాది మందికి భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు. రింగురోడ్డుపై బాక్సుల్లో ఆహారాన్ని సరఫరా చేశారు. రెండ్రోజుల పాటు మహానాడు నిర్వహించిన ప్రతినిధుల సభ, పార్టీ సంస్థాగత నిర్మాణ ప్రాంగణాల్లో మధ్యాహ్న భోజన సదుపాయాలను కల్పించారు. ప్రాంగణాలు వేలాది మందితో ప్రాంగణాలు కిటకిటలా డిపోయాయి.

ట్రాఫిక్ తంటాలతో ఇక్కట్లు

మహానాడు బహిరంగసభా ప్రాంగణానికి బయల్దేరిన కార్యకర్తలకు, ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తప్పలేదు. ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు రింగు రోడ్డు పొడవునా అడుగడుగునా ట్రాఫిక్ స్తంభించింది. పోలీసులు జోక్యం చేసుకుని క్లియర్ చేసి పంపించడం పరిపాటిగా మారింది. సాయంత్రం ముఖ్యమంత్రి ప్రసంగం అయిపోయిన అనంతరం పలువురు వాహనాలతో ట్రాఫిక్ తిప్పలు తప్పలేదు. మూడ్రోజుల మహానాడు కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజూ సాయంత్రం మూడు గంటల ప్రాంతంలో చిరు జల్లులకు పరిమితం కావడం ఉపశమనం కలిగించింది.

టిడిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజును అభినందిస్తున్న సిఎం చంద్రబాబునాయుడు

స్తంభించిన ట్రాఫిక్

రూ.వెయ్యి కోట్లతో జిఎన్ఎస్ఎస్ పనులు

- అన్నమయ్య రిజర్వాయర్‌ను పునరుద్ధరిస్తాం
- 12లోగా 'ఉక్కు' పనులు ప్రారంభిస్తాం
- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెల్లడి

త్వరలోనే జిఎన్ఎస్ఎస్ ఫేజ్-2 పనులు చేపట్టి, కడప నగరానికి నీరందిస్తానని, ఇందుకుగానూ రూ.వెయ్యి కోట్లు కేటాయించామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. గురువారం టిడిపి రాష్ట్ర మహానాడు బహిరంగ సభకు హాజరైన ప్రజలను, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కడప జిల్లా పరిధిలోని అన్నమయ్య డ్యామ్ పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. 24 వేల ఎకరాలకు సాగు, నాలుగు మండలాలకు తాగునీరు అందుతుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేవుని గడపలో తొలి మహానాడు సూపర్ హిట్ అయిందన్నారు. కడప..తెలుగుదేశం పార్టీ అడ్డా అన్నారు. అది నిరూపించేందుకే ఇక్కడ మహానాడు నిర్వహిఎంచామన్నారు. రాయలసీమను రతనాల సీమగా మార్చే బాధ్యత నాదన్నారు. రాయలసీమను రాష్ట్రానికి మణిహారంగా మారుస్తామని తెలిపారు. రాయలసీమ అభివద్ధికి బ్లూప్రింట్ ఉందని చెప్పారు. ఆరు నెలల్లో కడప హజ్‌హౌస్ పూర్తి చేస్తామన్నారు. కర్నూలుకు హైకోర్టు బెంచ్ తప్పకుండా వస్తుందన్నారు. జూన్ 12లోగా కడపలో రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభిస్తాం" అని చంద్రబాబు ప్రకటించారు.

అత్యాధునిక డ్రోన్ టెక్నాలజీతో 'మహానాడు' వద్ద భద్రతా ఏర్పాట్లు

ప్రజాశక్తి- కడప అర్బన్

'మహానాడు' నేపథ్యంలో గురువారం పబ్బాపురం వద్ద నిర్వహించిన భారీ బహిరంగ సభలో అత్యాధునిక డ్రోన్ టెక్నాలజీ ద్వారా భద్రతా ఏర్పాట్లను ఐజిపి (ఆపరేషన్స్) సి.హెచ్ శ్రీకాంత్ వేదిక వద్ద ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి స్వయంగా పర్యవేక్షించారు. 23 డ్రోన్లు, 4 అత్యాధునిక 'టెదర్ టెక్నాలజీ' డ్రోన్లను వినియోగిస్తూ భద్రతా ఏర్పాట్లతో పాటు ట్రాఫిక్ సజావుగా సాగేలా, పార్కింగ్, బహిరంగ సభా స్థలి వద్ద ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడూ విహంగ వీక్షణం ద్వారా పర్యవేక్షిస్తూ పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు.

భావోద్వేగానికి గురైన శ్రీనివాసరెడ్డిని ఓదారుస్తున్న చంద్రబాబు

మహానాడు సూపర్ సక్సెస్.. శభాష్ వాసు

అభినందించిన చంద్రబాబు శ్రీనివాసరెడ్డి భావోద్వేగం

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలో నిర్వహించిన మూడు రోజుల మహానాడు గ్రాండ్ సక్సెస్‌గా ముగిసింది. టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి రాత్రనకా, పగలనకా కష్టపడి అందరిని సమన్వయం చేసుకుంటూ మహానాడును గొప్పగా నిర్వహించారు. వచ్చిన వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల వసతులను కల్పించారు. మహానాడు సక్సెస్ కావడంతో టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు శ్రీనివాసరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. దీంతో శ్రీనివాసరెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. కడపలో మహానాడు నిర్వహించి మమ్మల్ని గౌరవించిన పార్టీకి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు జీవితాంతం కృతజ్ఞతలని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బహిరంగ సభ వేదికపై, తన మనసులో కలిగిన భావోద్వేగం మాటల్లో చెప్పలేనిదని, ఆ క్షణం కన్నీళ్లుగా బయటపడిందని తెలిపారు. ఇది తన వ్యక్తిగత గౌరవం కాదు కడప ప్రజల విశ్వాసానికి, తమ జిల్లాపై పార్టీకి ఉన్న గౌరవానికి చిహ్నమని చెప్పారు. ఈ నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తన బాధ్యత అన్నారు. ఇప్పుడే కాదు రోజూ కడప కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆయన వెంట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ మాధవి కూడా ఉన్నారు.

గండికోట అద్భుతమైన కట్టడం

- కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

గండికోట లోయను పరిశీలిస్తున్న కేంద్రమంత్రి పెమ్మని చంద్రశేఖర్

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

అమెరికాలోని గ్రాండ్ కెన్యాన్ కంటే అద్భుతమైన కట్టడం గండికోట, గండికోట లోయ అని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డితో కలిసి ఆయన గండికోటను సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి చార్మినారు, మాధవరాయ స్వామి టెంపుల్, జుమ్మా మసీదు, గండికోట లోయ, వ్యూ పాయింట్లను తిలకించారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ మాధవరాయ స్వామి దేవాల యంలో విగ్రహం లేదని తనకు ఇప్పుడే తెలిసిందని, అవసరమైతే విగ్రహం తెప్పించడమా లేక విగ్రహ పునః ప్రతిష్ట చేయిస్తానని చెప్పారు. గండికోట అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని టూరిజాన్ని అభివృద్ధి చేసేందుకు 100 అడుగుల శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం వెల్లడించిన సంగతి తెలిసిందేనన్నారు. ఇది కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి అన్నారు. ఐదేళ్లకాలంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి ఈ ప్రాంతానికి ఏమైనా చేశారా అని ప్రశ్నించారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గండికోట టూరిజంపై తనను సంప్రది ంచారన్నారు. ఆ మేరకు టూరిజం శాఖ వారితో మాట్లాడి అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే రూ.78 కోట్లను విడుదల చేయించామన్నారు. ఆ మేరకు పనులు జరుగుతున్నాయని తెలిపారు. గతంలో గండికోట వైభవాన్ని శ్రీ కృష్ణదేవరాయలు 200 సంవత్సరాల పాటు కాపాడుకుంటూ వచ్చారని అందులో ప్రముఖ పాత్ర పోషించిన ఆనాటి చీఫ్ కమాండర్ పెమ్మసాని రామలింగ నాయుడు తమ పూర్వీకులు అన్నారు. వారిని విష ప్రయోగం ద్వారా చంపి గండికోటను అక్ర మించారని చరిత్రను ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. వారి వారసత్వంగా తాము కూడా రాయలసీమ అభివృద్ధికి గండికోట టూరిజానికి దోహదప డతామన్నారు. అమెరికాలోని గ్రాండ్ కెన్యాన్‌కు కూడా ఇలాంటి నది లోయ లేదన్నారు. గండికోట టూరిజంతో రాయలసీమ అభివృద్ధి చెందు తుందన్నారు. రాష్ట్ర ప్రజలు, స్థానిక ప్రజలు కూటమి ప్రభుత్వం చేస్తున్న పనులను గుర్తు పెట్టుకోవాలని, సొంత జిల్లా వ్యక్తి జగన్ ముఖ్యమంత్రి గా ఉన్న ఏమి చేయలేదని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ ఆదిమూలపు సాయిశ్రీ, రెవెన్యూ అధికారులు, ఎమ్మెల్యే ఆదినా రాయణరెడ్డి కుమారుడు సుధీర్ రెడ్డి, రాజేష్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, గండికోట సర్పంచ్ కె. గురు ఈశ్వర్, ఆర్కియాలజీ అధికారులు, కూటమిన్ నేతలు పాల్గొన్నారు

మ్యాజిక్‌లోనే లాజిక్ : జెవివి

ప్రజాశక్తి- కడప అర్బన్

వేసవి సెలవుల్లో విద్యార్థుల కోసం నిర్వహించే వేసవి శిక్షణ శిబిరాల ద్వారా వారికి శాస్త్రీయ పరిజ్ఞానం పట్ల అవగాహన పెరిగే అవకాశం ఉందని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సమీర్ బాష పేర్కొన్నారు. గురువారం ఆర్‌కె నగర్ లోని ఉర్దూ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కొనసాగుతున్న సమ్మర్ క్యాంపులో 'వినోదంతో కూడిన విజ్ఞానం' అనే అంశంపై సమీర్ బాష మ్యాజిక్ తరగతులు నిర్వహించారు .టెక్నాలజీ పెరుగుతున్న ఈ రోజుల్లో కూడా కొంతమంది స్వాములు, గారడి బాబాలు, భూతవైద్యులుగా చలామణి అవుతున్నారని చెప్పారు. మా దగ్గర మహిమలు, అదృశ్య శక్తులు ఉన్నాయని మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు కూడా ఎంత చదువుకున్న వారిని నమ్మి మోసపోతున్నారని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఆయన బియ్యంతో నిండిన చెంబులో కత్తి గుచ్చి బియ్యంతో సహా చెంబును కత్తితో పైకి లేపి చూపించి అందరిని ఆశ్చర్య పరిచారు. ఆ తర్వాత ఆ మ్యాజిక్ వెనకాల ఉండే లాజిక్‌ను కూడా పిల్లలకు చెప్పి వారి చేత కూడా చేయించారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, యోగివేమన యూనివర్సిటీ గణిత అధ్యాపకురాలు సునీత, కామేశ్వరమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

చెస్ టోర్నీలో అమీనాకు నాల్గవ స్థానం

ప్రజాశక్తి - కడప

కడపకు చెందిన అమీనా 34వ సియుఎస్ఎటి ఇంటర్నేషనల్ ఫిడే రేటింగ్ చెస్ టోర్నమెంట్‌లో ప్రతిభ చూపి అండర్-9 బాలికల విభాగంలో 4వ స్థానం సాధించింది. ఈ టోర్నమెంట్ ఈనెల24 నుంచి 27 వరకు నాలుగు రోజులపాటు కోచ్చిన్ యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (సియుఎస్ఎటి) కొచ్చిన్, కేరళలో నిర్వహిచారు. ఈ ప్రతిష్టాత్మక పోటీలో మొత్తం 572 మంది ఆటగాళ్లు పాల్గొన్నారు. అమీనా తన అద్భుతమైన ఆటతీరుతో అండర్ -9 బాలికల విభాగంలో నాలుగో స్థానం సంపాదించి, కడప జిల్లా పేరు గర్వపడేలా చేసింది. ఆమెకు ట్రోఫీని పోటీ నిర్వాహకులు, అతిథుల చేతుల మీదుగా అందజేశారు. అమీనా విజయం పట్ల వైఎస్ఆర్ జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి అనీస్ దర్బారీ హర్షం వ్యక్తం చేస్తూ, కడపకు గౌరవం తీసుకువచ్చిన అమీనాను అభినందించారు.

1 నుంచి యోగా బ్యాచ్ ప్రారంభం

ప్రజాశక్తి - కడప అర్బన్

పటేల్ రోడ్డులో ఉన్న మిత్ర యోగా సెంటర్ లో 30 రోజుల పాటు నిర్వహించే యోగా శిక్షణ కొత్త బ్యాచ్‌ను జూన్ 1నుంచి ప్రారంభిస్తున్నట్లు యోగా నిపుణులు డాక్టర్ కల్పన, డాక్టర్ రంగనాథ రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శిక్షణలో రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి, అధిక బిపి, డయాబెటిస్, ఒబేసిటీ వంటి దీర్ఘకాలిక సమస్యల నివారణకు, ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచుకోవడానికి అవసరమైన యోగాసనాలు, ప్రాణాయామం, సూర్యన మస్కారాలు, షట్ క్రియలు, ధ్యానం వంటి యోగ ప్రక్రియలను శాస్త్రీయంగా సాధన చేయిస్తామని తెలిపారు. శిక్షణ ఉదయం 5.45 గంటల నుంచి 7.00 గంటల వరకు మొదటి బ్యాచ్, ఉదయం 8.30 గంటల నుంచి 10 గంటల వరకు మహిళలకు రెండో బ్యాచ్, సాయంత్రం 5.30 గంటల నుంచి 6.30 గంటల వరకు మూడవ బ్యాచ్ ఉంటుందనిపేర్కొన్నారు. వివరాలకు 98488 61206, 7013238986 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

31 నుంచి జిల్లా క్రికెట్ జట్ల ఎంపికలు

ప్రజాశక్తి - కడప

ఈనెల 31అండర్ -19 పురుషుల జిల్లా క్రికెట్ జట్టు, జూన్ నెల 1 న అండర్ - 19, అండర్-15 బాలికల జిల్లా జట్టు ఎంపికలు కడప నగరంలోని వైయస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఏ.రెడ్డి ప్రసాద్ తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఎంపికల్లో పాల్గొనాలని కోరారు. ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు తమతోపాటు ఆధార్ కార్డు కాపీ, బర్త్ సర్టిఫికెట్ (ఫారం 5), పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఒరిజినల్‌తో పాటు ఒక సెట్టు జిరాక్స్ కాపీలతో రావాలన్నారు. ఎవరి క్రికెట్ కిట్ వారే తెచ్చుకోవాలని తెలిపారు. ఎంపికలపై తెలిపిన తేదీలలో ఉదయం 7:30 గంటలకు వైఎస్ఆర్ ఎసిఎ స్టేడియంలో నిర్వహిస్తారని చెప్పారు. పురుషులు వైట్ కలర్ డ్రెస్, వారి కిట్ బాగ్ తో రావాలన్నారు.

మేయర్ సురేష్ బాబుకు ఊరట

ప్రజాశక్తి - కడప అర్బన్

మేయర్ సురేష్ బాబుకు హైకోర్టులో ఊరట లభించింది. మేయర్ పదవి నుంచి తొలగిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులపై హైకోర్టు స్టే విధించింది. ఆ జీవోలో జోక్యం చేసుకోలేమంటూ సింగిల్ జడ్జి ధర్మాసనం ఇచ్చిన తీర్పును నిలిపివేసింది. కుటుంబ సభ్యులకు కాంట్రాక్టు పనులు ఇచ్చారనే ఆరోపణలతో మున్సిపల్ శాఖ ఆయనపై వేటు వేసింది.

ఎంఎస్ఎంఇల అభివృద్ధికి ఉద్యమ్ రిజిస్ట్రేషన్

ప్రజాశక్తి - కడప అర్బన్

ఎంఎస్ ఎమ్ఇల అభివృద్ధికి ఉద్యమ్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా పరిశ్రమల శాఖ జిఎం చాంద్ బాషా పేర్కొన్నారు. గురువారం జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల సామర్థ్యాన్ని మెరుగుపరచేందుకు రాంప్ ద్వారా ఉద్యమ్ నమోదు పై శిక్షణా కార్యక్రమం నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ పరిశ్రమల చట్టబద్ధత, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, నమోదు విధానం, ఆన్‌లైన్ ప్రక్రియలపై అవగాహన కల్పించారు. శిక్షణలో జిల్లాలోని యువ పారిశ్రామికవేత్తలు హాజరయ్యారు. వారికి నమోదు ధ్రువీకరణ పత్రాలు, అవస రమైన సూచనలు చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, పరిశ్రమల ప్రోత్సాహక అధికారులు శైలజ, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిఎం చాంద్ బాషా

పోటీల్లో బండలాగుతున్న ఎద్దు

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని రాజువారిపేట ఆంజనేయ స్వామి దేవాలయం 18వ వార్షికోత్సవాన్ని గురువారం స్థానికులు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయ ఆవరణలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. తెల్లవారుజాము నుంచి స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కోలాటం, చెక్కభజన వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తుల కోసం అన్నదానం చేశారు. ఎడ్లచే బండలాగుడు పోటీలు నిర్వహించారు. గెలుపొందిన ఎడ్ల యజమానులకు నగదు బహుమతి అందజేశారు.

ఇంటి పన్నును ఆధార్‌తో అనుసంధానం చేసుకోవాలి

ప్రజాశక్తి - ఖాజీపేట

ఖాజీపేట మేజర్ పంచాయతీ పరిధిలో ఇంటి పన్ను చెల్లించే ప్రతి ఒక్కరూ తమ ఆధార్ కార్డుతో అనుసంధానం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి రమణారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీ కార్యాలయానికి వచ్చి అనుసంధానం చేసుకోవచ్చని సూచించారు.

జనగణనలో కులగణనను చేపట్టాలి

- జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గురుమూర్తి యాదవ్

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన కూడా చేపట్టాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గౌతమ బోయిన గురుమూర్తి యాదవ్ కోరారు. గురువారం ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ ఇటీవల ప్రొద్దుటూరులో జరిగిన జాతీయ బిసి సంక్షేమ సంఘ ఆత్మీయ సమావేశంలో ఆయన బిసిల అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. బిసిలకు రావలసిన వాటాలను కచ్చితంగా అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం బిసిల అభ్యున్నతికి రూ.రెండు లక్షల కోట్లను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో బిసిలంతా ఏకం కావాలన్నారు. బిసిలకు అన్యాయం చేసేవారిపై ఓటు రూపంలో సమాధానం చెబుతారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిసిల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించాలని కోరారు.

టిడిపి కార్యకర్తకు అండగా ఉంటాం

ప్రజాశక్తి - కడప అర్బన్

విద్యుదాఘాతానికి గురైన టిడిపి కార్యకర్త కిరణ్ కుమార్ రెడ్డిని అన్ని విధాలా ఆదుకుంటామని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర బిసిసంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. నగరంలోని ఓ ప్రైవేటు సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కిరణ్ కుమార్‌ను కమలాపురం ఎమ్మెల్యే చైతన్య రెడ్డితో కలిసి ఇన్‌ఛార్జి మంత్రి గురువారం పరామర్శించారు.

పరామర్శిస్తున్న ఇన్‌చార్జి మంత్రి సవిత

ప్రమాదం జరిగిన తీరును కిరణ్ కుమార్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. కిరణ్ కుమార్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి, అందిస్తున్న వైద్య సేవల గురించి ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కుమారుడు విద్యుత్‌దాఘాటానికి గురికావడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న కిరణ్ కుమార్ రెడ్డి తల్లిని మంత్రి ఓదార్చారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ అన్ని విధాలా అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడారు. మూడు రోజుల కింద ట తన ఇంటిపై టిడిపి జెండా కడుతుండగా కిరణ్ కుమార్ విద్యుద్ఘాతానికి గుర య్యాడని మంత్రి తెలిపారు. విషయం తెలుసుకున్న వెంటనే మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆవేదనకు గురయ్యారన్నారు. తక్షణమే వెళ్లి కార్యకర్తను పరామ ర్శించాలని లోకేశ్ ఆదేశించినట్లు ఆమె తెలిపారు. ప్రస్తుతం కిరణ్ కుమార్‌కు మెరుగైన వైద్యమందిస్తున్నామన్నారు. ఇంకా అవసరమైతే మరింత వైద్య సేవల కోసం వేరే ఆసుపత్రికి తరలించే ఆలోచన చేస్తున్నామన్నారు. టిడిపి కార్యకర్త కిరణ్ కుమార్ కుటుంబానికి పార్టీ అధిష్టానం అండగా ఉంటుందని, అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కమలాపురం ఎమ్మెల్యే చైతన్య రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఖరీఫ్ సాగుకు సన్నద్ధం

- తొలకరి చినుకులతో దుక్కులు చేపడుతున్న రైతులు

ప్రజాశక్తి - చాపాడు

గత వారంలో తొలకరి చినుకులు పలకరించడంతో రైతన్నలు దుక్కులు చేపడుతూ ఖరీఫ్ సాగుకు సన్నద్ధమవుతున్నారు. రెండు రోజుల పాటు కురిసిన వర్షానికి దాదాపు పొలాలు పదునెక్కాయి. రైతులు సేంద్రియ ఎరువులు పొలాలకు తోలుకుంటూ, పిచ్చిమొక్కలు తొలగిస్తూ దుక్కిళ్ళు చేపడుతున్నారు. పసుపు సాగు చేసే రైతులు విత్తన సేకరణలో నిమగ్నమయ్యారు. వరి సాగు చేసే రైతులు పచ్చిరొట్ట ఎరువుల సాగుకు సిద్ధపడుతున్నారు. విత్తనాలు రైతులు సిద్ధం చేసుకుని సాగు చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభుత్వం రైతులకు పచ్చిరొట్ట ఎరువులు విత్తనాలు ఎరువులు సబ్సిడీతో ఇప్పటివరకు పంపిణీ చేపట్టలేదు. జూన్ మొదటి వారంలో సబ్సిడీ విత్తనాలు పంపిణీ చేసే అవకాశం ఉందని వ్యవసాయ అధి కారులు తెలుపుతున్నారు. నియోజకవర్గ పరిధిలో కేసీ కాలువ కింద 45వేల ఎకరాల్లో వరి సాగు అయ్యే అవకాశం ఉంది. బోర్లు, బావులు, చెరువుల ద్వారా మరో 22వేల ఎకరాల్లో వరిసాగు చేపట్టే అవకాశముంది. నియో జకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో దాదాపు లక్ష ఎకరాల్లో వరి సాగయ్యే అవకాశం ఉంది. తొలకరి చినుకులు రాకతో రైతులు పూర్తిగా వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. ట్రాక్టర్లు, కాడిఎద్దులతో దుక్కులు చేపడుతున్నారు.

అల్లాడుపల్లె వద్ద ట్రాక్టర్‌తో సేద్యం చేపడుతున్న రైతు

ఎస్‌సి, ఎస్‌టి సమస్యలను పరిష్కరించాలి

కేంద్ర మంత్రిని సన్మానిస్తున్న మాల మహానాడు నాయకులు

చాపాడు : పేద ఎస్‌సి, ఎస్‌టి కులాల సమస్యలను పరిష్కరించాలని కేంద్ర గ్రామీణ ఉపాధి హామీ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను మాల మహానాడు నాయకులు గురువారం కడపలో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ఎన్ సుబ్బయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి ఎస్‌సి, ఎస్‌టిలకు అన్యాయం జరుగుతోందన్నారు. ప్రధాన సమస్యలను పరిష్కరించే వారే లేరన్నారు. కాలనీలు అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ నిధులను వారి అభివృద్ధికి కేటాయించాలన్నారు. అనంతరం టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు నక్క ఆనందబాబు, జాతీయ మాల మహానాడు నాయకులు గోర్ల అరుణ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. పూల మాల, శాలువులతో వీరిని సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్, కార్యదర్శి చార్లెస్ పాల్గొన్నారు.

పట్టుదలకు మారుపేరు రాజారెడ్డి : షర్మిల

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ధైర్యం, సాహసం, పట్టుదలకు మారుపేరు వైఎస్ రాజారెడ్డి అని పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తండ్రి వైఎస్ రాజారెడ్డి జయంతి సందర్భంగా గురువారం వైఎస్ విజయమ్మ, షర్మిల, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి వేర్వేరుగా ఘన నివాళులర్పించారు. రాజారెడ్డి 100వ జయంతి సందర్భంగా స్థానిక వైఎస్‌ఆర్ సమాధి వద్ద పూలమాలవేసి ప్రత్యేకప్రార్థన చేశారు. అనంతరం షర్మిల, విజయమ్మ సిఎస్‌ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, జన్మదిన కేక్ కట్ చేశారు. చర్చిలో అన్నదానం చేశారు. ఎప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉండి చిత్తశుద్ధితో వారి సమస్యలను తీర్చిన ప్రజా నాయకుడు అని అన్నారు. కార్యక్రమంలో వైఎస్ ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు విజయజ్యోతి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, వైసిపి నాయకులు చంద్రమౌళి, పద్మనాభరెడ్డి, రవి, వైసిపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్ అభిమానులు పాల్గొన్నారు.

వైఎస్‌ఆర్ ఘాట్‌కు నివాళులర్పించిన షర్మిల

వేంపల్లె : మండలంలోని ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలో ఉన్న వైఎస్‌ఆర్ సమాధికి పిసిసి అధ్యక్షులు షర్మిల ఘనంగా నివాళులర్పించారు. గురువారం పులివెందుల పర్యటనకు విచ్చేసిన ఆమె ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. అనంతరం వైఎస్‌ఆర్ సమాధి వద్దకు కాంగ్రెస్ నాయకులతో కలిసి షర్మిల వెళ్లారు. అనంతరం కాంగ్రెస్ నాయకులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కాంగ్రెస్ నాయకులు పని చేయాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో వైఎస్‌ఆర్ చేపట్టిని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షురాలు విజయ జ్యోతి, ప్రొద్దుటూరు కాంగ్రెస్ సమన్వయ కర్త ఇర్ఫాన్ బాషా, పులివెందుల సమన్వయ కర్త ధృవకుమార్‌రెడ్డి, వేంపల్లె మండల అధ్యక్షుడు రామకృష్ణ, వెంకటేష్, రామాంజనేయరెడ్డి, బాలం సుబ్బరాయుడు, పలువురు నాయకులు పాల్గొన్నారు. **వేంపల్లె :** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తండ్రి వైఎస్ రాజారెడ్డి శత జయంతి వేడుకలను వేంపల్లెలో వైసిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో జడ్పిటిసి రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్రఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. స్థానిక రాజీవ్ కాలనీలోని అమ్మ అనాథ వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో చక్రాయపేట జడ్పిటిసి శివప్రసాద్‌రెడ్డి, వైసిపి మండల ఉపాధ్యక్షులు మునీర్, రవిశంకర్ గౌడ్, వైసిపి యువ నాయ కులు సింగారెడ్డి రోహన్ నాగిరెడ్డి, నాయకులు బిఎస్ షేక్షావలి, కటిక చంద్ర శేఖర్, కమతం రాజా, భారతి, సల్మా, అసానయ్య, బ్రహ్మయ్య, నరసింహ గౌడ్, మునేష్, బాబా షరీఫ్, మటన్ బాబా, షామీర్ బాషా, ముత్యాల రమేష్, కటిక నాగేంద్ర బ్రహ్మయ్య పలువురు వైసిపి నేతలు పాల్గొన్నారు. **ముద్దనూరు :** వైఎస్ రాజారెడ్డి 100వ జయంతి సందర్భంగా గురువారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు నడమల శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. రాజారెడ్డి చిత్రపటానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు, రామకోటిరెడ్డి, సాంబయ్య పాల్గొన్నారు.

రాజారెడ్డి సమాధి వద్ద నివాళులర్పిస్తున్న షర్మిల, విజయమ్మ

గ్రేడ్-2 మున్సిపాలిటీగా ఎర్రగుంట్ల

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ప్రస్తుతం నగర పంచాయతీగా ఉన్న ఎర్రగుంట్ల పట్టణం గ్రేడ్-2 మున్సిపాలిటీగా మారుస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు ఇచ్చింది. 2023 జూలై 31న అప్‌గ్రేడ్ చేయాలని కోరుతూ స్థానిక నగర పంచాయతీ కౌన్సిల్ తీర్మానించింది. ఆ మేరకు రెండేళ్ల ఆదాయ వివరాలను ప్రభుత్వానికి నివేదించారు. మున్సిపాలిటీ అప్‌గ్రేడ్‌కు ప్రమాణాలు అనుగుణంగా ఉన్నాయని కమిషనర్ అండ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ వడ్డేశ్వరం నివేదించారు. ఆ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్ సురేష్‌కుమార్ స్థానిక మున్సిపల్ కమిషనర్ శేషఫణికి ఉత్తర్వులు జారీ చేశారు. మేజర్ పంచాయతీగా ఉన్న ఎర్రగుంట్ల పట్టణం జనాభా ప్రాతిపదికన 2012లో నగర పంచాయతీగా మార్పు చేశారు. పదమూడేళ్లకు అప్‌గ్రేడ్ అయింది. పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ప్రత్యేకంగా కృషి చేస్తు న్నారని, ఇందులో భాగంగానే గ్రేడ్-2 మున్సిపాలిటీగా ఎర్రగుంట్ల అయిం దని మున్సిపల్ చైర్మన్ మూలే హర్షవర్ధన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

మాట్లాడుతున్న రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

హామీలను తుంగలో తొక్కే టిడిపి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ప్రజలకు, నాయకులకు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కే పార్టీ టిడిపి అని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి విమర్శించారు. గురువారం స్థానిక దొరసానిపల్లెలోని ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా సూపర్‌సిక్స్ అమలు కావడం లేదన్నారు. గతంలో లోకేష్ యువగళం పాదయాత్రలో శివాలయం సెంటర్‌లో ప్రవీణ్‌కుమార్‌రెడ్డికి ప్రొద్దుటూరు టిడిపి ఎమ్మెల్యే టికెట్ అని చెప్పి విస్మరించారని విమర్శించారు. తన పార్టీ ఇచ్చిన పదవిని ప్రవీణ్ తోక పదవి అన్నారని, అతనికి ఏ పదవి ఉందో స్పష్టం చేయాలన్నారు. తాను పదవిలో ఉండగా ఏనాడూ టిడిపి కార్యకర్తలను ఇబ్బంది పెట్టలేదని ప్రవీణ్ అంగీకరించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. తాము చైర్మన్, కౌన్సిలర్లు, వైసిపి ప్రజాప్రతినిధులు కేవలం ప్రొద్దుటూరు అభివృద్ధికి మాత్రమే కృషి చేశామని వివరించారు. తమ హయాంలో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేసి ఎమ్మెల్యే వరద, ఆయన తనయుడు కొండారెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సూచించారు. మహానాడుకు టిడిపి శ్రేణులు కాకుండా, పొదుపు సంఘాల మహిళలను, ఉపాధి హామీ కూలీలను తరలించడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, రాగుల శాంతి, గరిశపాటి లక్ష్మీదేవి, అనిల్‌కుమార్, గోపవరం ఉప సర్పంచ్ రాఘవేంద్రరెడ్డి, మండల వైసిపి అధ్యక్షుడు మార్తల ఓబుళరెడ్డి, వైసిపి నాయకులు గంజికుంట ఆంజనేయులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి

రోగులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

వైఎస్ రాజారెడ్డి శతజయంతి సందర్భంగా వైసిపి నాయకుడు పద్మనాభరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథులుగా మున్సిపల్ వైసిపి ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్ రాజారెడ్డి సమాజానికి చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. రైతుగా, సామాజిక సేవకుడిగా ఆయన జీవితం మనందరికీ ఆదర్శమన్నారు. పేదలకు, అణగారిన వర్గాల వారికి ఎల్లప్పుడూ సహాయం చేయడానికి ముందుండేవారన్నారు. రాజారెడ్డి విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చే వారన్నారు. పులివెందుల ప్రాంతంలో విద్యా సంస్థల అభివృద్ధికి కృషి చేసేవారని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, ఆదినారాయణరెడ్డి, చంద్రమౌళి, రవి, రవిశంకర్, నగిరిగుట్ట నాగరాజు, శ్రీరాములు, పక్రుద్దీన్, ఈశ్వరయ్య, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

యోగాను అలవాటు చేసుకోవాలి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

యోగాను ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రాముడు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా గురువారం గురువు వెంకట రామిరెడ్డి స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వార్డు సచివాలయ సిబ్బందికి, పురపాలక సిబ్బందికి యోగా గురించి వివరిస్తూ.. యోగా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా వల్ల దృఢత్వం, మానసిక ప్రశాంతత, సంపూర్ణ ఆరోగ్యం లభిస్తాయని పేర్కొన్నారు. యోగాను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో ఒక భాగం చేసుకోవాలని సూచించారు. అనంతరం సిబ్బందిచే యోగా ఆసనాలు వేయించారు.

యోగా చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

పేదలకు వైద్య సేవలు అందించడం

సంతృప్తికరం

- తండ్రి ఆశయ సాధనలో సఫలీకృతమయ్యా

- జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ జి.వెంకటరమాదేవి

ప్రజాశక్తి- కడప సిటీ

పేద పిల్లలకు మెరుగైన వైద్యసేవలు అందించడం సంతృప్తిని కలిగించిందని జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ జి.వెంకటరమాదేవి పేర్కొన్నారు. ఈనెల 31 ఉద్యోగ విరమణ సందర్భంగా ఆమె ప్రజాశక్తితో మాట్లాడారు. 1962లో కర్నూలు జిల్లా ఆదోని గ్రామానికి చెందిన గిడ్డం వెంకట్, వెంకటరత్నమ్మ దంపతులకు జన్మించానన్నారు. ప్రాథమిక విద్య కర్నూలు జిల్లా బనగానపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యాభ్యాసం సాగిందన్నారు. కర్నూలు నగరంలోని ప్రభుత్వ గర్ల్స్ హైస్కూలులో ఆరు నుంచి పద వ తరగతి వరకు చదివానని తెలిపారు. కర్నూలు గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో విద్యాభ్యాసం సాగించానని చెప్పారు. తన తండ్రి జి.వెంకట్ ఆశయ సాధన కోసమే వైద్యవృత్తిలోకి ప్రవేశించానని తెలిపారు. ఎంసెట్‌లో ర్యాంకు సాధించడంతో మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ పూర్తి చేశానని చెప్పారు. 1990 నుంచి 1996 వరకు పోస్టుగ్రాడ్యుయేషన్‌లో భాగంగా పీడియాట్రిక్ కోర్సు పూర్తి చేశానన్నారు. అనంతరం ఏడాదిపాటు కర్నూలు జిల్లా కోన గండ్ల మండ లంలోని 30 పడకల ఆస్పత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా పని చేశానని చెప్పారు. 1997-2008 వరకు కర్నూలు మెడి కల్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహించానని తెలిపారు. 2009 -2012 వరకు ప్రమోషన్‌పై కర్నూలు మెడికల్ కళా శాలలో అసోసియేట్ ప్రొఫెసర్ పని చేశానన్నారు. 2012 నుంచి 2014 వరకు ప్రొఫెసర్ (ఎఫ్ఎసి)గా విధులు నిర్వహించానన్నారు. 2015-2017 వరకు ప్రొఫెసర్‌గా ఉద్యోగోన్నతి లభించిందని చెప్పారు. 2017- 2022 వరకు పీడియా ట్రిక్ హెచ్ఒడి విభాగంలో విధులు నిర్వహించానని చెప్పారు. 2022 బదిలీపై కడప మెడికల్ కళాశాల వచ్చానన్నారు. కడప మెడికల్ కళాశాల పీడియాట్రిక్ హెచ్ ఓడిగా బాధ్యతలు స్వీకరించానని తెలిపారు. 2023లో ప్రమోషన్‌పై జిజిహెచ్ సూపరింటెండెంట్ (ఎఫ్ఎసి)గా విధులు నిర్వహించానన్నారు. 2024లో ప్రమోషన్‌పై అడిషనల్ డిఎంఇగా విధులు నిర హిస్తూ ఉద్యోగ విరమణ పొందనున్నట్లు తెలిపారు. తన 31 సంవత్సరాల సుధీర్ఘ జీవితంలో అత్యధిక భాగం కర్నూలు జిల్లాలోనే వైద్య సేవలు అందించానని తెలిపారు. ఇదిలా ఉండగా తన వృత్తి జీవితం లో పలు ప్రశంసాపత్రాలు లభించాయని తెలిపారు. ఇందులోభాగంగా కర్నూలు, కడప కలెక్టర్ల, మంత్రుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నానని ఆమె చెప్పారు.

అది..మహాగోడు, సుత్తినాడు : తులసిరెడ్డి

వేంపల్లె : అది మహానాడు కాదు.. మహాగోడు, సుత్తి అని కడపలో తెలుగుదేశం పార్టీ నిర్వహించిన మహానాడునుద్దేశించి పిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ తులసిరెడ్డి విమర్శించారు. గురువారం వేంపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహానాడు సభలో సుత్తి తప్ప ప్రజల సమస్యలపై, హామీలపై చర్చిం చలేదన్నారు. మహానాడును డబ్బా నాడుగా పెట్టి ఉంటే చాలా బాగుండేదని ఎద్దేవా చేశారు. అధికార దుర్వినియోగం పరాకాష్టకు చేరిందన్నారు. టిడిపి పేదల పార్టీ కాదు.. కోటీశ్వరుల పార్టీ అని తెలిసి పోయిందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ మహానాడుకు ప్రస్తుత మహానాడుకు నక్కకు, నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. సూపర్‌సిక్స్ హామీలు సూపర్‌గా ఫ్లాప్ అయ్యాయని తెలిపారు.

తోటి ఉద్యోగుల సహకారం మరువలేనిది

- చేనేత జౌళి శాఖ అభివృద్ధి అధికారి పొన్నాల నారాయణమ్మ

ప్రజాశక్తి - కడప

చేనేత జౌళి శాఖలో తాను 33 సంవత్సరాలు పని చేయడం ఎంతో సంతృప్తి నిచ్చిందని చేనేత జౌళిశాఖ అభివృద్ధి అధికారి పొన్నాల నారా యణమ్మ అన్నారు. ఈనెల 31న ఉద్యోగ విర మణ అవుతున్న సందర్భంగా ప్రజాశక్తితో పొన్నాల నారాయణమ్మ మాట్లాడారు. పొన్నాల గంగయ్య, పొన్నాల గంగమ్మ దంపతులకు 1963 వ సంవత్సరం కడప జిల్లా, కడప నగరం ప్రకాష్ నగర్‌లో తాను జన్మించినట్లు తెలిపారు. తన విద్యాభ్యాసం ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు రైల్వే స్కూల్ అంగడి వీధి కడపలో సాగిందని తెలిపారు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు కడప నగరంలోని సిఎస్‌ఐ హై స్కూల్‌లో చదివినట్లు చెప్పారు. ఇంటర్ గర్ల్స్ జూనియర్ కాలేజీ, కడపలో, డిగ్రీ కోటిరెడ్డి ఉమెన్స్ కాలేజ్‌లో పూర్తి చేసినట్లు తెలిపారు. 1992 సంవత్సరంలో మే నెల 27న ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా హైదరాబాద్ హెడ్ ఆఫీస్ లో చేనేత జౌళి శాఖలో బాధ్యతలు స్వీకరించి అక్కడే 1995 వరకు విధులు నిర్వహించినట్లు తెలిపారు. అదే సంవత్సరం బదిలీపై కడప చేనేత జౌళి శాఖలో టైపిస్టుగా విధులు చేపట్టి 2008 వరకు పనిచేసినట్లు తెలిపారు. అదే సంవత్సరం ఉద్యోగోన్నతిపై సహాయ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. సహాయ అభివృద్ధి అధికారిగా కడపలోనే 2022 వరకు పని చేసినట్లు చెప్పారు. అదే సంవత్సరం బదిలీపై అన్నమయ్య జిల్లా రాయచోటిలో సహాయ అభివృద్ధి అధికారిగా 2023 వరకు పనిచేసినట్లు తెలిపారు. అదే సంవత్సరం పదోన్నతి పొంది చేనేత జౌళి శాఖ కమిషనర్ ఆఫ్ హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ విజయవాడ హెడ్ ఆఫీ లో అభివృద్ధి అధికారిగా బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. అదే సంవత్సరం వర్క్ ఆర్డర్ మీద కడప చేనేత జౌళి శాఖ కార్యాలయంలో అభివృద్ధి అధికారిగా పని చేస్తూ ఈనెల 31న ఉద్యోగ విరమణ చేయనున్నట్లు తెలిపారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసే అధికారుల, సహుద్యోగుల మన్ననలు పొందినట్లు తెలిపారు.

ప్రాజెక్టుల నిర్మాణాల్లో భాగస్వామ్యం

మరచిపోలేని అనుభూతి

- కడప ఛీఫ్ ఇంజినీర్ కె.శ్రీనివాసులు

ప్రజాశక్తి - కడప సిటీ

రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల విభాగంలో పని చేయడం సంతృప్తిని కలిగించిందని, పలు ప్రాజెక్టుల నిర్మాణాల్లో భాగస్వామ్యం కావడం మరచిపోలేని అనుభూతిని కలిగించిందని జిల్లా చీఫ్ ఇంజినీర్ కమతం శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈనెలాఖరున ఉద్యోగ విరమణ నేపథ్యంలో ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. 1963లో అనంతపురం జిల్లా కేంద్రంలో కమతం కుళాయప్ప, కమతం లక్ష్మీ దేవమ్మ దంపతులకు జన్మించానన్నారు. 1968 నుంచి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు చదివానన్నారు. సాయిబాబా నేషనల్ హైస్కూల్‌లో ప్రాథమిక విద్య పూర్తి చేశానని, అనంతపురం పాలిటెక్నికల్ కళాశాలలో పాలిటెక్నిక్ పూర్తి చేశానన్నారు. 1981లో చెన్నయ్‌లో ఎఎంఐఇ పూర్తి చేశానని తెలిపారు. 1984-85లో అనంతపురం జెఎన్‌టియులో ఎంటెక్ పూర్తి చేశానని చెప్పారు. 1981లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ ద్వారా జూనియర్ ఇంజినీర్ ఎంపికయ్యారు. 1986 ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా సెలెక్ట్ కావడం ద్వారా ఇరిగేషన్ డిపార్టుమెంట్‌లో అసిస్టెంట్ ఎగ్జి క్యూటివ్ ఇంజినీర్‌గా ఉరవకొండలోని హెచ్‌సిఎల్ ఇన్వెస్టిగేషన్ డివిజన్‌లో పని చేశానన్నారు. 1998-2001 వరకులో ప్రమోషన్‌పై గుంతకల్లులోని హెచ్ఎన్ఎస్ఎస్ సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా విదులు నిర్వహించానన్నారు. 2001- 2005 లో బదిలీపై అనంతపురం హెచ్ఎన్ఎస్ ఎస్‌లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా విధులు నిర్వహించనానని తెలిపారు. 2005 నుంచి 2007 వరకు అనంతపురం హెచ్ఎల్‌సి డివిజన్-5 పని చేశానన్నారు. 2007-2009 వరకు శ్రీశైలం కేబుల్‌కార్ సబ్ డివిజన్‌లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా విధులు నిర్వహించానన్నారు. 2010-2014లో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా ప్రమోషన్ లభించిందన్నారు. అనంతపురం హెచ్ఎల్‌సి-1 డివిజన్ లో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా విధులు నిర్వహిం చానన్నారు. 2014 నుంచి 2016 వరకు అనంత పురం సిఇ కార్యాలయ డిప్యూటీ చీఫ్ ఇంజినీర్‌గా విధులు నిర్వహించానని తెలిపారు. 2016లో బదిలీపై నంద్యాలలో తెలుగుగంగ ప్రాజెక్టు డిఎస్ ఇగా పని చేశానన్నారు. 2019-2020 వరకు శ్రీశైలం డ్యామ్ ఎఫ్ఎసి సూపరింటెండెంట్‌గా, 2020-24 వరకు కడప ఇరిగేషన్ సర్కిల్ కార్యా లయ ఎస్ఇగాపని చేశానన్నారు. 2024లో కడప చీఫ్ ఇంజినీర్‌గా బాధ్యతలు స్వీకరించానని తెలిపారు. 2024 మేనెలాఖరున ఉద్యోగ విరమణ పొంద నున్నానని తెలిపారు. 39 సంవత్సరాల సుధీర్ఘ ఇంజి నీరింగ్ విధుల నిర్వహణలో అనేక ప్రాజెక్టులకు భాగ స్వామ్యం ఉందన్నారు. జూనియర్ ఇంజినీర్‌గా అనం తపురం హెచ్ఎన్ఎస్ఎస్ డిజైన్స్, నిర్మాణ పనుల్లో పాలుపంచుకున్నానని తెలిపారు. రూ.250 కోట్లతో కూడిన చాగల్లు, పించా, ఉలిమెల, గరుడాల రిటర్ ఫ్రంట్‌ను పూర్తి చేశానన్నారు. తనవృత్తి జీవితంలో పలువురు కలెక్టర్ల, మంత్రుల చేతుల మీదుగా ఆరు దఫాలుగా ప్రశంసాపత్రాలు అందుకున్నానని తెలిపారు.